జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 8, మార్చి 2026
www.prajajyothinews.com
పేజీలు :10

## ఉప్పల్ మినీ శిల్పారామంలో
# సాంస్కృతిక కార్యక్రమాలు



3లో..



# క్యాన్సర్ రహిత సమాజంమే లక్ష్యం

- -9 నుండి 14 ఏళ్ల బాలికలందరూ హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించుకోవాలి
- --రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, మార్చి 08 (ప్రజా జ్యోతి) క్యాన్సర్ రహిత సమాజంమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ రహిత సమాజంకోసం మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ఈ హెచ్‌పివి టీకా ఎంతో కీలకమని అన్నారు. దీనిని అర్హులైన బాలికలందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 9 నుండి 14 ఏళ్ల వయస్సు గల 8లో..

## పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి



- సిపిఎం కూకట్పల్లి మండల కమిటీ డిమాండ్

బాలానగర్, మార్చి 08 (ప్రజా జ్యోతి) : పెంచిన వంట గ్యాస్ ధరను, వాణిజ్య సిలిండర్ ధరను ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి వెంకట్రావు నగర్ కాలనీలో, హనుమాన్ నగర్ బస్తీలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఐ రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, మండల కమిటీ నాయకులు పల్లి ధర్మారావు, సిఐ టీ యు నాయకులు బోరెల్లి రాములు,

## క్రీడలతోనే క్రమశిక్షణ..
# ఆత్మవిశ్వాసం

- -విద్యార్థులు క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలి
- -చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్
- -సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో క్రీడాపోటీల ప్రారంభం



చేవెళ్ల మార్చి 08 (ప్రజా జ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామేన శివారులో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను 2లో..

## ఆర్టీసీ బస్టాండ్ లో కనీస
# సౌకర్యాలు కరువు



బంట్వారం,మార్చి 8 (ప్రజా జ్యోతి): బంట్వారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కరువు, ఆర్టీసీ బస్సులో ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ అందుకు తగ్గట్టుగా బస్టాండ్ లో మాత్రం వసతులు మెరుగుపడుటలేదని స్థానికులు మరియు ప్రయాణికులు గుసగుసలాడుకుంటున్నారు, తాగునీరు లాంటివి ఉండడం లేదని, టాయిలెట్స్ లేని దుస్థితి నెలకొందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా బంట్వారం మండల అధికారులు ప్రజా ప్రతినిధులు తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## క్రీడలతోనే క్రమశిక్షణ.. ఆత్మవిశ్వాసం

- విద్యార్థులు క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలి
- చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్
- సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో క్రీడా పోటీల ప్రారంభం






**చేవెళ్ల మార్చి 08 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామేన శివారులో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాల న్నాం ు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం మెరుగుపడుతుంద న్నారు. క్రీడల ు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి, కౌన్సిలర్లు బండారు శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణి, అత్తెల్లి మనీషా అనంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహానా, సుకన్య, కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, డైరెక్టర్లు గాలయ్య, సుజాత, రఘునాథ్ రెడ్డి, నరసింహ గౌడ్, మహేందర్ రెడ్డి, నిరంజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మార్చ్ 8 ప్రజా జ్యోతి** ఈ సందర్భంగా ఉప్పల్ న్యూ శాంతి నగర్ కాలనీ వాసులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక ఆధ్యాత్మిక సంప్రదాయాలు మన సమాజానికి మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. ఆధ్యాత్మికతలో సమాజ శ్రేయస్సు, ధ్వజస్తంభం ప్రతిష్ఠా కార్యక్రమం వంటి ఆధ్యాత్మిక కార్యకలాపాలు ప్రజల మధ్య ఐక్యత, భక్తి భావన సాంస్కృతిక విలువలు పెంపొందించడానికి ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కొత్త తరాలకు అందజేయడానికి ఉపయోగపడతాయని అన్నారు. సాంప్రదాయాలను గౌరవించడం ద్వారా మన ప్రాచీన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని వారు అభిప్రాయపడ్డారు ధార్మికత కేవలం భక్తిపరమైన ఆచారాలకే పరిమితం కాకుండా సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు. దేవాలయాలు ప్రజలందరికీ సామాజిక మరియు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉంటాయని, ఇక్కడ జరిగే కార్యక్రమాలు మానసిక శాంతి మరియు ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి మరియు ఆధ్యాత్మిక కేంద్రాల పునరుద్ధరణకు కట్టుబడి ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యూ శాంతి నగర్ కాలనీ అధ్యక్షులు పబ్బతి వెంకటేష్ మన్నె సిద్ధిరాములు లింగం పల్లి రామకృష్ణ కావాలి శ్రీనివాస్ సురేష్ కుమార్ అనిల్ శ్రీనివాస్,భాస్కర్,గడ్డం సత్యనారాయణరవీంద్రన్ నడికుడి భాస్కర్ కొండ రవీందర్ రెడ్డి,తన్నీరు కొండల్ రావు బచ్చా నరసింహ శివ కుమార్,ప్రేమ్ కుమార్ ఆంజనేయులు సందీప్,అజయ్,బారత్ కుమార్ సాయి కుమార్ న్యూ శాంతి నగర్ కాలనీ వాసులు,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# రాంపూర్ గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలను శాలువా పూలమాలలతో సన్మానించిన సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్





**తలకొండపల్లి మార్చ్08 (ప్రజాజ్యోతి):** ప్రతి మహిళా రాజకీయ రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు. ఆదివారం రాంపూర్ గ్రామంలో సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు కల్పించిన చట్టపరమైన హక్కుల గురించి వివరించారు. చట్టం ముందు అందరూ సమానమేనని,మహిళలు తమపై జరిగే అన్యాయాలపై ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ రాజకీయ రంగాలలో రాణించాలని సూచించారు. మహిళ లేనిది ఈ ప్రపంచం లేదనీ వారు అన్నారు. ప్రతి బిడ్డ అమ్మ కడుపు నుండే పుడతారని వారిని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని కొనియాడారు అనంతరం సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ గారు మహిళలను శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మాధు భార్గవి,సప్పిడి సునీత,దొరబాయి లాలమ్మ, అంగన్వాడి టీచర్లు మాదు పద్మ,పోగుల లక్ష్మీదేవి, దరువుల అంజమ్మ బుక్ కిఫర్ పబ్బ మాధవిలత ఆశాలు మీసాల సునీత, దొరబాయి నాగమణి,గ్రామ పంచాయతీ సిబ్బంది కాకి అంజమ్మ,మీసాల యాదమ్మ,కాకి బాలమణి,కాకి నాగమణి,కాకి లక్ష్మమ్మ పబ్బ మల్లమ్మ, పెరుమాండ్ల లక్ష్మమ్మ ప్రభుత్వ మధ్యాహ్న భోజన సిబ్బంది రొయ్యల బాలమణి,వడ్ల పార్వతమ్మ, వెంకమ్మ మరియు గ్రామ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,సెక్రటరీ రమేష్ నాయక్, నాయకులు హరి మోహన్ రెడ్డి,చిల్కం శేఖర్,పబ్బ సంపత్ కుమార్,మాధు కృష్ణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# చేవెళ్లలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానించిన చైర్మన్ కమిషనర్
- ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు



**చేవెళ్ల మార్చి 08 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పురపాలక సంఘంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి అధ్యక్షతన, కమిషనర్ వెంకటేశం ఆధ్వర్యంలో పురపాలక కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సమతా వెంకట్‌రెడ్డి పీఎంఆర్ మెడికల్ కాలేజ్ మహిళా వైద్యులు, మున్సిపల్ మహిళా సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో నిరంతరం సేవలందిస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. సమాజ ఆరోగ్యాన్ని కాపాడటంలో వారు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా పీఎంఆర్ హాస్పిటల్ సహకారంతో పురపాలక కార్యాలయ ప్రాంగణంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నిపుణులైన వైద్యులు ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, పీఎంఆర్ హాస్పిటల్ ప్రతినిధులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారు

**తెలంగాణ ఉద్యమకారుడు, టి యు ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జె.విష్ణువర్ధన్**



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 08 (ప్రజాజ్యోతి)** సమాజంలో స్త్రీ మూర్తి పాత్రను ఆమె సాధించిన విజయాలను స్మరించుకుంటూ జరుపుకునే గొప్ప రోజు. ఈ సందర్భంగా మహిళల ప్రాముఖ్యత గురించి తెలంగాణ ఉద్యమకారుడు, టి యు ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగే విష్ణువర్ధన్ తన మనసులోని భావాలను వ్యక్తపరుస్తూ మహిళ సృష్టికి మూలం ప్రగతికి ప్రాణం,మహిళ అంటే కేవలం ఒక వ్యక్తి కాదు,ఒక అద్భుత శక్తి. అమ్మగా ప్రేమనిచ్చి, భార్యగా అండగా నిలిచి, సోదరిగా తోడుంటూ. జీవితంలోని ప్రతి దశలోనూ తను ఇచ్చే సహకారం వెలకట్టలేనిది అన్నారు. మారుతున్న కాలం ఎదుగుతున్న మహిళఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళ నేడు ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. పాలనలో దేశాలను నడిపించే నాయకురాళ్లుగా గుర్తింపు పొందుతున్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అంతరిక్ష పరిశోధనల నుండి సాఫ్ట్‌వేర్ రంగం వరకు తమ ముద్ర వేస్తున్నారు. క్రీడలు ఒలింపిక్ మెడల్స్ సాధించి దేశ కీర్తిని చాటుతున్నారు. మనం చేయాల్సింది ఏమిటి? మహిళా దినోత్సవం అంటే కేవలం శుభాకాంక్షలు చెప్పడమే కాదు, వారి పట్ల మన గౌరవాన్ని బాధ్యతగా మార్చుకోవాలి: సమానత్వం: విద్య, ఉపాధి అవకాశాల్లో వారికి సమాన పీట వేయాలి. గౌరవం: ప్రతి మహిళా తన అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకునే వాతావరణం కల్పించాలి. భద్రత: మహిళలు భయం లేకుండా తిరగగలిగే సమాజాన్ని నిర్మించాలి. ఒక పురుషుడికి చదువు చెబితే ఆ వ్యక్తి మాత్రమే ప్రయోజనం పొందుతాడు, కానీ ఒక మహిళకు చదువు చెబితే ఆ కుటుంబం మొత్తం విజ్ఞానవంతులవుతారు. ముగింపు: మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే ఏ దేశమైనా అభివృద్ధి చెందుతుంది. వారి ఆశయాలకు అండగా నిలుస్తూ, వారి విజయాలను సెలబ్రేట్ చేసుకుందాం అని ఆయన అన్నారు. ప్రతి ఆదివారం బాబాసాహెబ్ అంబేద్కర్ హయత్ నగర్ లో 170 వ జ్ఞానమాల కార్యక్రమం,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శృతి, మహిళా సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత లు ముఖ్య భూమిక పోషిస్తున్న జిహెచ్ఎంసి మహిళా కార్మిక మహిళా మణులకు సైతం శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క జంగయ్య, అంబేద్కర్ విగ్రహ దాత బోడ నరసింహ, ప్రజా కళాకారుడు జెనిగె విష్ణు, అనుమగల్ బస్తి అధ్యక్షులు జెనిగె కుమార్, అమ్మగల్ బస్తీ సలహాదారుడు గంగని రాము, గంగని కిషన్, కాటపాక శివకుమార్ ,గుడ్డేటి జెనిగె గిరి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి

## - సిపిఎం కూకట్పల్లి మండల కమిటీ డిమాండ్



**బాలానగర్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** పెంచిన వంట గ్యాస్ ధరను, వాణిజ్య సిలిండర్ ధరను ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి వెంకట్రావు నగర్ కాలనీలో, హనుమాన్ నగర్ బస్తీలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఐ రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, మండల కమిటీ నాయకులు పల్లి ధర్మారావు, సిఐ టీ యు నాయకులు బోరెల్లి రాములు, డివైఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ రెండు దేశాలు కలిసి ఇరాన్ పై కక్షపూరితంగా దాడి చేస్తూ యుద్ధాలను కొనసాగిస్తున్నదని దీని మూలంగా చమురు గ్యాస్ ధరలు కోతలు విధించబడినయని, దీంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం నక్క పై తాటికాయ పడ్డట్టుగా వంటగ్యాస్ ధర 60 రూపాయలకు పెంచుతూ అలాగే వాణిజ్య సిలిండర్ ధర 115 రూపాయలకు పెంచుతూ మూ ల్గే నక్క పై తాటికాయ పడ్డట్టు సామాన్యులపై భారాలు మోపిందని అన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని ఏమి కొనలేని తినలేని పరిస్థితిలో చాలీచాలని జీతాలతో సామాన్య ప్రజలు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఇప్పుడు చమురు ధరలు, గ్యాస్ ధరలు పెంచేసి మరింత భారం వేసిందని అన్నారు. అందుకే యుద్ధాలు వద్దు శాంతి ముద్దు అని సిపిఎం పార్టీ ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న మోడీ మాత్రం ఇజ్రాయిల్ తో ట్రంప్ తో దోస్తీ చేస్తూ మన విదేశాంగ విధానాన్ని తాకట్టు పెట్టిందని అన్నారు. ఇప్పటికైనా మేల్కొని యుద్ధాలను ఖండించాలని, శాంతిని కోరాలని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయపాల్, జై శివ, హేమ, లక్ష్మి, ఆదర్శ, మల్లమ్మ, అభిలాష్, నందిని, జాన్ వెస్లీ, కృష్ణారావు, బాల్రాజ్, త్రివేణి, లక్ష్మీనారాయణ, జ్యోతి, పార్వతి, భారతి, రజిత, బేగం, జ్యోతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# నాంచేరిలో బీరప్ప--మల్లన్న విగ్రహ ప్రతిష్ఠాపన

## - ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రత్నం



**చేవెళ్ల మార్చి 08 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని నాంచేరి గ్రామం ఇంద్రారెడ్డి నగర్‌లో నూతనంగా నిర్మించిన బీరప్ప--మల్లన్న దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కే. రత్నం, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాక సమాజ ఐక్యతను బలపరుస్తుందని అన్నారు. బీరప్ప, మల్లన్న ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిమామిడి అశోక్, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు వెంకట్ రెడ్డి, కేశపల్లి వెంకట్రామిరెడ్డి, జై శంకర్ గౌడ్, ఉమశంకర్ గౌడ్, సాయిరాం గౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి చేయూత

## - రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేత
## - ప్రతి మాట నిలబెట్టుకుంటాం
## - కౌన్సిలర్ బండారి శైలజా ఆగిరెడ్డి



**చేవెళ్ల మార్చి 08 (ప్రజా జ్యోతి):** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తమవంతు సహకారం అందిస్తామని చేవెళ్ల మాజీ సర్పంచ్, మున్సిపల్ 15 వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజా ఆగిరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వడ్డే సుజాత కూతురు వివాహానికి రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డితో కలిసి ఆదివారం ఈ సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శైలజా ఆగిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటామని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. వార్డు ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగలి కళ్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, అత్తెల్లి మనీషా అనంత్‌రెడ్డి, సోలిపురం సుచిత బల్వంత్‌రెడ్డి, బక్కరెడ్డి మాధవి యాదిరెడ్డి, కుర్వ మంగమ్మ మల్లేష్, డప్పు సువర్ణ చందు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, అత్తెల్లి నరేందర్‌రెడ్డి, గుత్తి శేఖర్ త పాల్గొన్నారు.

# కౌకుర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా

## - సీనియర్ టిఆర్ఎస్ లీడర్ లక్ష్మణ్ యాదవ్



**అల్వాల్ మార్చ్ 08 (ప్రజా జ్యోతి)**కౌకూర్ లక్ష్మణ్ యాదవ్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల సేవలను గుర్తిస్తూ వారిని సత్కరించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని లక్ష్మణ్ యాదవ్

# మహిళల అన్ని రంగాల్లో ముందుండాలి: మోయి సుజాత




**అల్వాల్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం హిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని, వారు సమాజంలోని అన్ని రంగాల్లో ముందుండాలని బీజేపీ ఓబీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మోయి సుజాత అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు లభిస్తే వారు కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని ఆమె పేర్కొన్నారు. మచ్చబొల్లారం డివిజన్ తుర్కపల్లి బంధం బస్తీలో ఆమె ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల సేవలను గుర్తిస్తూ వారిని శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మోయి సుజాత మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం మరియు సమాజం కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేస్తే సమాజంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అజయ్ రెడ్డి, డి. వెంకటేష్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**ఉప్పల్ మార్చ్ 7 ప్రజా జ్యోతి** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీకర కూచిపూడి ఆర్ట్ అకాడమీ గురువు సుమేధ జోషి శిష్య బృందం చే చిపుడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, మూషిక వాహనా, జనుత శబ్దం, మహా గణపతిమ్, పుష్పాంజలి, కృష్ణం కలయసఖి, గరుడ గమన, అదిగో అల్లదిగో, జతిస్వరం, మండూకాశబ్దం, తక్కువేమి మనకు, నమశ్శివాయతే, బ్రహ్మాంజలి మొదలైన అంశాలను నిత్యా, రమ్య, ఉద్విత, గ్రీష్మ, అర్చన, పూజిత, నీరజ, సర్వమయి, స్పందన, ఆధ్య వికాస్, జశ్విక, శ్రీలక్ష్మి, దీక్షిత శ్రీ, చైత్ర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. గూడెపు నర్సింగ రావు నికిత ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# కోర్టు సమన్లు తీసుకోని రిపోర్టర్ చింతపల్లి రాజ్‌కుమార్




**అబ్దుల్లాపూర్‌మెట్టు మార్చి 08 (ప్రజాజ్యోతి)** హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మునగనూరు గ్రామం ఎస్బిహెచ్ బ్యాంక్ కాలనీకి చెందిన చింతపల్లి రాజ్ కుమార్ అలియాస్ నాగన్న(36) అనే వ్యక్తి రిపోర్టర్ గా పని చేస్తున్నాడని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజ్ గౌడ్ తెలిపారు. ఈ క్రమంలో 2023 సంవత్సరంలో చింతపల్లి రాజ్ కుమార్ పై హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఐపీసీ 504,505,506 సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. హయత్ నగర్ మేజిస్ట్రేట్ సదరు వ్యక్తికి సమన్లు జారీ చేయడం జరిగిందని, ఆ సమాన్లను సదరు వ్యక్తికి అందజేసేందుకు తమ కానిస్టేబుల్ అతని ఇంటికి వెళ్లగా సమన్లు తీసుకోవడానికి నిరాకరించాడన్నారు. అనంతరం సదరు రిపోర్టర్ చింతపల్లి రాజ్ కుమార్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ కు కాల్ చేసి సమన్లు తీసుకొని వచ్చిన మీ కానిస్టేబుల్ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని తనకు చెప్పాడని, అందుకు తాను తమ కానిస్టేబుల్ డబ్బులు డిమాండ్ చేసినట్లుగా ఏమైనా ఆధారాలతో రుజువు చేస్తే ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అతడిపై చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగిందన్నారు.

## మహిళల ఐక్యతతోనే సమాజ అభివృద్ధి

### - రేగడి ఘనపూర్ సర్పంచ్ తిప్పని మాధవి రామ్ రెడ్డి



**చేవెళ్ల మార్చి 08 (ప్రజా జ్యోతి):** మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి అన్నారు. ఆదివారం సర్పంచ్ మాధవి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు అని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళల ఐక్యత సమాజానికి బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఈదులపల్లి మహేశ్వరి, బైండ్ల మొగులమ్మ, బుక్ కీపర్ పుర్ర మనీలతో పాటు వివిధ సంఘాలకు చెందిన డ్వాక్రా మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## కమ్మెటలో భక్తిశ్రద్ధలతో మల్లన్న బోనాలు



**చేవెళ్ల మార్చి 08 (ప్రజా జ్యోతి):**చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామంలో మల్లన్న బోనాల వేడుకలు ఆదివారం భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. గ్రామ మహిళలు బోనాలు సిద్ధం చేసి ఊరేగింపుగా తీసుకువచ్చి మల్లన్న స్వామికి సమర్పించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు వాయిద్యాలు పోతురాజుల విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. గ్రామం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల వేడుకల్లో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్వాల్ సూర్యనగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా

### - జిహెచ్ఎంసి కో -ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కుల జ్యోతి శ్రీనివాస్ గౌడ్



**అల్వాల్ మార్చ్08 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ సూర్యనగర్ లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్వాల్ పరిధిలోని సూర్యనగర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ కో–ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కల జ్యోతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అల్వాల్ ఉద్యోగధారులు మరియు మహిళలను ఘనంగా సత్కరించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు సమాజానికి ఎంతో ప్రాముఖ్యమైనవని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కవిత, జ్యోతి, ఉష, శారద, నర్సమ్మ జయమ్మ, జయ లక్ష్మి మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.



# భాగ్యనగర నందనవనంలో ఘనంగా ఈస్ట్ హైదరాబాద్ ఆరోగ్య రన్ 3.0

### - పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి

**ఉప్పల్ మార్చ్ 8 ప్రజా జ్యోతి** భాగ్యనగర నందనవనం (నారపల్లి) పార్కులో ఆదివారం ఉదయం ఈస్ట్ హైదరాబాద్ ఆరోగ్య రన్ 3.0(ఈస్ట్ హైదరాబాద్ ఆరోగ్య రన్ 3.0) అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించబడింది రాచకొండ రన్నర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరుగు పందెం కార్యక్రమం లో ఆర్గనైజర్ ప్రభాకర్ ఆహ్వానం మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు.?ఈ సందర్భంగా ఏసీపీ నవీన్ రెడ్డి, సీఐ మాక్బుల్ జానీ మాజీ కార్పొరేటర్ యుగేందర్ రెడ్డి,తుంగతుర్తి రవి జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. నిత్యం వ్యాయామం, పరుగు వంటి అలవాట్లు మనిషిని మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంచుతాయని, యువత సెల్‌ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలని ఆయన కోరారు.



భాగ్యనగర నందనవనం వంటి ఆహ్లాదకరమైన ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల నగరవాసులకు స్వచ్ఛమైన గాలి, మానసిక ఉల్లాసం లభిస్తాయని పేర్కొన్నారు. తూర్పు హైదరాబాద్ ప్రాంతంలో ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పిస్తున్న రాచకొండ రన్నర్స్ బృందాన్ని వాలంటీర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.?ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో రన్నర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### - ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా సోదరీమణుల మధ్య కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సోదరీమణులను శాలువాతో సత్కరించి వారికి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కుటుంబ భారాన్ని మోస్తూ, ఉద్యోగ బాధ్యతలను నెరవేస్తున్న మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిల్లా గోపాల్, కర్క రవీందర్, ప్రసాద్



రెడ్డి, మల్లేష్, తుకారాం, రాజు, అరుణ్, కృష్ణ, రమేష్, నరేష్ మహిళా సోదరీమణులు ఉమావతి గౌడ్, అనితా శ్రీపాద్, మంగమ్మ, శ్యామల, జ్యోతి, సుజాత, హరిత, అరుణ, రమాదేవి, ఉమా, పద్మ , శోభ, లావణ్య, శిరీష, అనురాధ, లత, శాంత, సంధ్య డివిజన్ పరిధిలోని మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 'పర్పుల్ రైడ్' కార్యక్రమం

### - మహిళల ఆరోగ్యంపై అవగాహనకు బైక్ ర్యాలీ నిర్వహణ

### - ప్రారంభించిన జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగీతా రెడ్డి




**జూబ్లీహిల్స్,మార్చి8(ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు అపోలో ఆసుపత్రులు, పర్పుల్ రైడ్ సంయుక్తంగా ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించాయి. జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని అపోలో ఆసుపత్రి వరకు కొనసాగింది. సుమారు వెయ్యికి పైగా మహిళలు పాల్గొని ఉత్సాహంగా ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ర్యాలీ ప్రారంభ కార్యక్రమంలో అపోలో ఆసుపత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగితా రెడ్డి మాట్లాడుతూ, మహిళలు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని ముందుగా చూసుకుంటూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. గుండె జబ్బులు, స్తన మరియు గర్భాశయ గర్భద్వార క్యాన్సర్లు, మధుమేహం, రక్తహీనత వంటి వ్యాధుల కోసం క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని చెప్పారు. ముందస్తు పరీక్షల ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని, ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో సాంకేతికత ప్రాధాన్యాన్ని వివరించిన ఆమె, ఏఐ ఆధారిత ఆరోగ్య అంచనాలు ద్వారా వ్యాధి ప్రమాదాలను ముందుగానే గుర్తించి సమయానికి వైద్య సలహాలు పొందవచ్చన్నారు. మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు.

**– మహిళలు బైక్ నడపలేరనే భావన పాతబడిపోయింది :**

– ఈ సందర్భంగా అపోలో ఆసుపత్రుల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సీఈఓ తేజస్వి రావు వీరేపల్లి మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని, మహిళలు బైక్ నడపలేరనే భావన ఇప్పుడు పాతబడి పోయిందన్నారు. ఈ ర్యాలీ ద్వారా మహిళల సాధికారతతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం లక్ష్యమని చెప్పారు. క్యాంపెయిన్‌కు అనుబంధంగా ఉన్న డాక్టర్ రోషన్ మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్య పరీక్షలు, వ్యాయామం, ముందస్తు స్క్రీనింగ్‌పై దృష్టి పెట్టడం ద్వారా జీవనశైలి వ్యాధులను నివారించవచ్చన్నారు. మహిళల ధైర్యం, సామర్థ్యాన్ని ఈ ర్యాలీ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని అపోలో ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నవారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సాధారణ ఆరోగ్య సమస్యలు, జీవనశైలి వ్యాధులు, ముందస్తు నిర్ధారణ ప్రాధాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఉచిత వైద్య సలహాలు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇండిగో లెర్న్ ను కొనుగోలు చేసిన అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్

**ఖైరతాబాద్,మార్చి8(ప్రజాజ్యోతి) :** అవినాష్‌గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇండిగో లెర్న్ 1ఫిన్ ను కొనుగోలు చేసిందని సంస్థ ప్రతిధులు తెలిపారు. వినూత్న డిజిటల్ లెర్నింగ్ సొల్యూషన్స్‌తో బలమైన ఆఫ్‌లైన్ నైపుణ్యాన్ని సమగ్రపరచడం ద్వారా అధిక-నాణ్యత వాణిజ్యం మరియు వృత్తి విద్యను అందించాలనే అవినాష్ విద్యా సంస్థల యొక్క దృష్టిని బలోపేతం చేయడంలో ఈ వ్యూహాత్మక సముపార్జన, ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఖైరరతాబాద్, హిమాయత్ నగర్ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ అవినాష్ బ్రహ్మదేవర మాట్లాడుతూ, "ఈ కొనుగోలు ద్వారా, ప్రొఫెషనల్ కోర్సులు, అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి వాణిజ్య విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అభివృద్ధి చెందుతున్న డొమైన్‌లను అభ్యసించే విద్యార్థులకు అధిక-నాణ్యత, పరీక్ష-కేంద్రీకృత మరియు కెరీర్-ఆధారిత కంటెంట్‌ను అందించడానికి మేము "అవినాష్ ఆన్‌లైన్ లెర్నింగ్" ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఇండిగో లెర్న్ యొక్క బలమైన డిజిటల్ ప్లాట్‌ఫార్మ్ మరియు విద్యా నైపుణ్యాన్ని ఉపయోగించడం ద్వారా, భారతదేశం అంతటా విద్యార్థులు వారి విద్యా మరియు వృత్తిపరమైన లక్ష్యాలను సాధించడానికి సాధికారత కల్పించగలమని మేము విశ్వసిస్తున్నాము." అని అన్నారు. ఇండిగో లెర్న్ సహ వ్యవస్థాపకుడు మరియు సి.ఇ.ఓ. శ్రీరామ్ సోమయాజుల కొనుగోలు పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## శాంతి, కరుణ, సేవాభావం పెంపొందించడంలో మహిళల పాత్ర గొప్పది




**జూబ్లీహిల్స్,మార్చి8(ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన "మహిళా ధ్యానం -- ప్రగతికి మూలం అనే కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్. ఎల్లారెడ్డి గూడ లోని నాగార్జున సంక్షేమ సమితి ఆవరణలో..వసుదైక ఫౌండేషన్.. మరియు గురుస్తాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూగజీవాల సంరక్షణ, మెడిటేషన్, వెజిటేరియన్ జీవన విధానం మరియు "మహిళా ధ్యానం -- ప్రగతికి మూలం" అనే స్ఫూర్తిదాయక నినాదంతో నిర్వహించారు. సమాజంలో శాంతి, కరుణ, సేవాభావం పెంపొందించడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళల పాత్ర అమూల్యమని, మహిళ శక్తి సమాజ ప్రగతికి మూలాధారం అని అన్నారు . కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న మహిళలకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి సన్మానం చేసి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వసుదైక ఫౌండేషన్ మరియు గురుస్తాన్ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ రాజకీయ శిక్షణ శిబిరాలు

### - విజయవంతంగా కొనసాగిన రెండో రోజు



**యూసఫ్ గూడా,మార్చి8(ప్రజాజ్యోతి) :** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ రాజకీయ శిక్షణ శిబిరాలు రెండవ రోజు కొనసాగాయి. శ్రీనగర్ కాలనీ లోని సరస్వతి విద్యా మందిర్ స్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో "భారతదేశం, చరిత్ర, రాజకీయ అంశాల పై పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, జి కిషన్ రెడ్డి, ఖైరతాబాద్ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, చింతల రామచంద్ర రెడ్డి , బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాలదీపక్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పునస్కరించుకొని బిజెపి రాష్ట్ర నాయకులు మహారాజ్ గాంజ్ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్, మరియు బంగారు శృతి మాజీ బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రసంగించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కిషన్ రెడ్డి మహిళలకు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడ డివిజన్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం సీనియర్ నాయకులు కుంభాల గంగరాజు, ప్రేమ్ కుమార్, జ్ఞానేశ్వర్, పులిరామ్, సతీష్, చంద్రమోహన్, పవన్ కుమార్ రెడ్డి, చంటి యాదవ్, ప్రశాంత్, మహిళా నాయకురాలు స్వప్న, నాగమణి, కవిత, కుమారి, మేరి, రాణి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# చలో గన్ పార్క్ మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి

### - ఉద్యమకారులందరూ భారీగా పాల్గొనాలి

### - ఉద్యమకారుల ఫోరం నేత యలాల మహేశ్వర్ రెడ్డి పిలుపు

**మొయినాబాద్: మార్చ్ 08 (ప్రజా జ్యోతి)** తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించనున్న "చలో గన్ పార్క్ మిలియన్ మార్చ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ యలాల మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. టి యు ఎఫ్ రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఈ నెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద ఈ మిలియన్ మార్చ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అమరవీరులు చేసిన బలిదానాలు, ఉద్యమకారులు చేసిన పోరాటాలు వృథా కాకూడదనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉద్యమ మహిళలకు మధ్యాహ్నం 1 గంటలకు నాంపల్లి హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ హాల్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యమ మహిళామణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మొయినాబాద్ మండలంలో ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించి మండల కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేబుల్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు



కుమ్మరి రమేష్ సమక్షంలో మొయినాబాద్ మండల అధ్యక్షుడు మహిపాల్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. మండల కమిటీలో వాంకాడ సుభాష్ చంద్రబోస్‌ను చేవెళ్ల నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్‌గా, చప్పిడి ముకుంద రెడ్డిని మండల సలహాదారుగా, బన్సీలాల్‌ను మండల ఉపాధ్యక్షుడిగా, షాబాద్ మధును మండల సలహాదారుగా, పుడూరు వెంకటరత్నంను మండల కోశాధికారిగా, చాకలి అరవింద్‌ను మండల యువజన అధ్యక్షుడిగా, ఈదులకంటి రాజును మండల యువజన ఉపాధ్యక్షుడిగా, ఆకుల నవీన్ కుమార్‌ను మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి యలాల మహేశ్వర్ రెడ్డిని నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యమకారులు, నాయకులు పాల్గొన్నారు,

# మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలి

### - మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి మహిళ ఎవరికి దేనికోసం భయపడాల్సిన అవసరం లేదని అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకంలో మహిళలకే పెద్ద పీట వేస్తుంది అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో సీఎం పనిచేస్తున్నారన్నారు. ప్రతి మహిళ వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆలోచించాయి. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన పలువురు మహిళలను శాలువాలతో, మెమెంటోలతో సత్కరించారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకుడు గాలి బాలాజీ, మేడ్చల్ జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ పుష్పరెడ్డి, పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, నాయకురాలు, బ్లాక్ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు వారసత్వాన్ని అందించేది మహిళలే ప్రముఖ సైకాలజిస్ట్ రమా రావి

### బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో కోలాహలంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :** భవిష్యత్తుకు వారసుల అందించేది మగవాళ్ళు కాదని ఆడవాళ్లే విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందని ప్రముఖ సైకాలజిస్ట్ రమ రావి అన్నారు. రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పితృ సౌమ్య వ్యవస్థలో మహిళ పాత్రను తక్కువ చేయడం జరిగింది కానీ వాస్తవం మాత్రం అందుకు విరుద్ధమన్నారు. పిల్లల పెంపకం నుంచి మొదలుకుంటే మన సంస్కృతి సాంప్రదాయాలను తరతరాలకు అందిస్తే గొప్ప అదృష్టం మహిళలకు దక్కిందని కొనియాడారు. నేటి యువత మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియక యూట్యూబ్ లను సోషల్ మీడియాలను ఆశ్రయించడం ఆందోళనకరమన్నారు. తల్లి నుంచి నేర్చుకున్న పద్ధతులు విధానాలను మీ పిల్లలకు అందించాలని తల్లులకు సూచించారు. లైయన్స్ క్లబ్ ఆప్ సికింద్రాబాద్ నార్త్ సెకండ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ అవాంత్ రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పిల్లల్ని సన్మార్గంలో తీర్చిదిద్దే బాధ్యత తల్లులు



తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని తెలిపారు. పిల్లలను అతి ప్రేమతో పెంచే వద్దని మంచి చెడు తెలిసే విధంగా పెంచాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది మహిళలను బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ వినోద్ జాదవ్, డైరెక్టర్ అస్మిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం పునస్కరించుకొని చీరల పంపిణి

### - మహిళలోతో కలసి కేక్ కట్ చేసిన విజయా రెడ్డి

**జూబ్లీహిల్స్,మార్చి8(ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళలందరికీ చీరలను పంపిణీ చేసిన పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గము మరియు కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్). ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ పంపిణీ

**- హాస్పిటల్ లో అందుతున్న సేవలు, సౌకర్యాలు, సమస్యలపై ఆరా**

**- రానున్న రోజుల్లో 100 పడకల హాస్పిటల్ గా తీర్చిదిద్దుతాం**

**- సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



**అమీర్ పేట్,మార్చి8(ప్రజాజ్యోతి) :** అమీర్ పేట లోని ప్రభుత్వ హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన అమీర్ పేట లోని 50 పడకల ప్రభుత్వ హాస్పిటల్ లో 14 సంవత్సరాల లోపు బాలికలకు వేసే హెచ్ పి వి వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ లో అందుతున్న సేవలు, సౌకర్యాలు, సమస్యల గురించి పేషేంట్స్, హాస్పిటల్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీర్ పేట, సనత్ నగర్ పరిసర ప్రాంతాలలో ని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం లో నాటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సహకారంతో 50 పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. పేద ప్రజలకు 50 పడకల హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందుతుండటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. హాస్పిటల్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. రానున్న రోజుల్లో 100 పడకల హాస్పిటల్ గా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి ప్రయివేట్ హాస్పిటల్ లో సరైన వైద్యం చేయించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆర్ఎంఓ వినాయక్ రావు, సూపరింటెండెంట్ రవూప్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు నామన సంతోష్ కుమార్, కూతురు నర్సింహ, సుమిత్ సింగ్, గోపీలాల్ చౌహాన్, హరిసింగ్, తదితరులు పాల్గొన్నారు

# "రెనోవా" ఆధ్వర్యంలో గర్భాశయ క్యాన్సర్ పట్ల అవగాహన అవసరం...

**- సమస్యను ముందే గుర్తిస్తే నివారించే అవకాశాలు..**

**- మహిళా దినోత్సవం పునస్కరించుకొని అవగాహణ కార్యక్రమం**

**- సనత్ నగర్ రెనోవా ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహణ**



**సనత్ నగర్,మార్చి8(ప్రజాజ్యోతి) :** గర్భాశయ క్యాన్సర్ను ముందస్తుగానే గుర్తిస్తే పూర్తిగా నివారించేందుకు అవకాశాలు ఉంటాయని ప్రముఖ వైద్యులు సూచించారు. క్యాన్సర్ను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెనోవా హాస్పిటల్ సనత్నగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మోతీనగర్లో బిఫోర్ క్యాన్సర్ స్పీక్స్ , స్క్రీనింగ్ విస్పర్స్ అనే అంశంపైన మహిళలో క్యాన్సర్ నివారణ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసూతి, గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ పి. ఫరీదా మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ మహిళల్లో సాధారణంగా కనిపించే వ్యాధులలో ఒకటని, ఇందుకు ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా దీన్నిప్రారంభ దశలోనే గుర్తించవచ్చన్నారు. ముఖ్యంగా పాప్ స్మియర్ పరీక్ష ద్వారా క్యాన్సర్కు దారితీసే కణ మార్పులను గుర్తించి , చికిత్స చేయవచ్చని వివరించారు. 30 సంవత్సరాలు దాటిన మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. అలాగే హెచ్ పి వి వైరస్ కారణంగా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా రక్షణ పొందవచ్చని ఫరీదా తెలిపారు. ఆంకాలజిస్ట్ డాక్టర్ జి. వాసు బాబు మాట్లాడుతూ భారతదేశంలో మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ కేసులు గణనీయంగా నమోదవుతున్నాయన్నారు. సరైన అవగాహన, స్క్రీనింగ్ పరీక్షలు, సమయానికి చికిత్స అందడం ద్వారా దీనిని నియంత్రించవచ్చని వివరించారు. అసాధారణ రక్తస్రావం, నడుము నొప్పి, శరీర బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటాయని వైద్యులు పేర్కొన్నారు.

# బంజారా కాలనీలో దెబ్బతిన్న బీటీ రోడ్లపై ఫిర్యాదు

**- మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌కు నివాసితుల వినతి**



**అల్వాల్ మార్చ్08 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం పరిధిలోని బంజారా కాలనీలో తీవ్రంగా దెబ్బతిన్న బీటీ రోడ్లు మరియు కాలనీలోని ఇతర నిర్వహణ సమస్యలపై కాలనీ నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బంజారా కాలనీ అధ్యక్షుడు మరియు రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. కాలనీలోని రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటిని త్వరితగతిన మరమ్మతు చేయాలని నివాసితులు కోరారు. దీనిపై స్పందించిన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లి ప్రాధాన్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షమీమ్, కార్యదర్శి జె.ఎస్. యాదవ్, మొజామ్ అలీ, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, అరవిందక్షన్ నాయర్, ఆండ్రూ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి , వెంకటేష్ గౌడ్, కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాయినగర్ నూతన కమిటీ అధ్యక్షుడిగా గౌని దాస్ గౌడ్ ఎన్నిక

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి08(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో సాయి నగర్ కాలనీవాసులు పాల్గొని గౌని దాస్ గౌడ్ ను సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌని దాస్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సాయి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్న కాలనీవాసులకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. సాయి నగర్ లో పలు సమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయని సమస్యల పరిష్కారానికి కాలనీవాసులందరినీ సమన్వయం చేసుకుంటూ తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. సాయి నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా గౌని దాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా తిరుపతయ్య, రవి గౌడ్, జనరల్ సెక్రటరీ లక్ష్మారెడ్డి, జాయింట్ సెక్రటరీలు ప్రభాకర్ రెడ్డి, బంగారయ్య, ట్రెజరర్ శ్రీనివాస్, సలహాదారులు యాదయ్య, సుధాకర్ రెడ్డి, గోపాల్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పాండు, జంగయ్య, శ్రీనివాస్, విజయలక్ష్మి, ఆయిల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామయ్య, బాలకృష్ణ, బాలగోని ఎల్లయ్య ఎన్నికయ్యారు.



# గ్లోబల్ గ్రామర్ స్కూల్, మైక్ రొబోట్స్ సంయుక్త రొబోటిక్ సైన్స్ ఫెయిర్



**బంజారాహిల్స్,మార్చి8(ప్రజాజ్యోతి) :** ఖైరతాబాద్ నియోజకవర్గం, బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎన్బీటీ నగర్లోని గ్లోబల్ గ్రామర్ స్కూల్ మైక్ రొబోట్స్ సంస్థ సంయుక్తంగా ఆదివారం ఏర్పాటు చేసిన రొబోటిక్ సైన్స్ ఫెయిర్ ఆలోచింపజేసింది. మారుతున్న సమాజంలో రొబోల యొక్క ప్రాధాన్యత, వివిధ రంగాల్లో రోబోలతో ఎన్నో విజయాలు సాధిస్తున్న విషయాలను విద్యార్థులకు తెలియజేసేందుకు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్కూల్ కరస్పాండెంట్ కట్టా సునీల్ తెలిపారు. ఈ ప్రదర్శనలో 50కి పైగా రొబో నమూనాలను విద్యార్థులచే ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కట్టా శిరీష, మైక్ రొబోట్స్ సంస్థ ఫౌండర్ రాజేష్ గోపిశెట్టి, షేక్‌పేట మండల ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరి పీవీ. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సమాజాభివృద్ధికి పట్టుగొమ్మలు

**సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్**

**మహిళా దినోత్సవం మహిళా ఉద్యోగులకు సన్మానం**

**ప్రగతి ప్రణాళికలో తడి పొడి చెత్తపై అవగాహన**



**యాచారం, మార్చి 08 (ప్రజాజ్యోతి):** మహిళలలు అబలలు కాదని సకల శక్తులు కలిగిన సభలలని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తాడిపర్తిలో సర్పంచ్ ఆధ్వర్యంలో పాలకవర్గంతోపాటు వివిధ గ్రామ శాఖల మహిళ ఉద్యోగులకు ఘనంగా సన్మానించి సత్కరించారు. మహిళలంతా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు సమాజాభివృద్ధికి పట్టుగొమ్మలన్నారు. మహిళలకు పూర్తిగా గౌరవం లభించినప్పుడే మహిళా దినోత్సవానికి సార్ధకత లభిస్తుందన్నారు. అనంతరం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి విధానంపై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నామని పాలకవర్గంతో పాటు ప్రజలంతా భాగస్వాములు కావాలని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# హెచ్‌పీవీ టీకాను సద్వినియోగం చేసుకోండి

**- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్రప్రసాద**



**చేవెళ్ల మార్చి 08 (ప్రజా జ్యోతి):** గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉపయోగపడే హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్‌ను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్రప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 14--15 సంవత్సరాల వయస్సు గల సుమారు 700 మంది విద్యార్థినీలకు ఈ వ్యాక్సినేషన్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్‌పీవీ వైరస్ వల్ల గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుందని, ఈ వ్యాధి నివారణలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రభుత్వం బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ టీకాను అందుబాటులో ఉంచిందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అర్హత గల విద్యార్థినీలకు వ్యాక్సినేషన్ అందేలా సహకరించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఈ టీకా వేయించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బాలకృష్ణ, వేదశ్రీ, అన్నపూర్ణ, శివరామకృష్ణ, అసిఫ్ దిన్, అనూష, సౌమ్యతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బలమైన సమాజ నిర్మాణానికి పునాది మహిళలు

### సర్పంచ్ రాయికంటి విజయకుమార్

### మహిళలను గౌరవించడం సమాజానికి గౌరవప్రదం

### అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**యాచారం, మార్చి 08 (ప్రజాజ్యోతి)**: నందివనపర్తిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. సర్పంచి రాయకండి విజయ్ కుమార్ అంగన్వాడి టీచర్లు ఆయాలు, ఆషాలు, మహిళా సంఘాల మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. సర్పంచ్, విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొంగరి యాదగిరి, జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షులు నూకం కృష్ణ, మహిళల సేవలను కొనియాడుతూ వారందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. మహిళలు అమ్మగాను, అక్కగాను, చెల్లెగాను, దేవతామూర్తులు గాను అనేక రూపాల్లో అనేక చోట్ల గౌరవించబడాలన్నారు. మహిళలు సమాజ నిర్మాణానికి బలమైన పునాది అని చెప్పారు. మహిళా సాధికారతే మహిళా అభివృద్ధికి దారి చూపుతోందని చెప్పారు. మహిళలను గౌరవించడం సమాజానికి గౌరవప్రదం అని చెప్పారు. మహిళలంతా ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎం, విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, రేషన్ డీలర్లు, వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కవాడిపల్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక మహిళా దినోత్సవ గ్రామసభ




**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 08 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కవాడి పల్లి గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కవాడిపల్లి గ్రామ సర్పంచ్ కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీడీవో శ్రీవాణి, బి ఎల్ పి ఓ సాధన రెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. కవాడిపల్లి సర్పంచ్ కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త, మహిళా సాధికారత, భద్రత, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాసాల రాము యాదవ్, మాజీ సర్పంచులు కందాడి కృష్ణారెడ్డి, సుర్వి బాలమణి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, డ్వాక్రా మహిళలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు:- సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య



**కుల్కచర్ల మండలం మార్చ్ 8( ప్రజా జ్యోతి)** ఈరోజు కుల్కచర్ల మండల కేంద్రంలో కిందిగేరి లో ఉన్నటువంటి లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కొరకు విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ప్రజల అవసరాల రీత్యా ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరం కలిసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములం అవుదామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ వార్డు సభ్యుల ప్రతినిధులు గాదె మహిపాల్ ముదిరాజ్ నీరటి కర్ణయ్య నారాయణ పరమేష్ యాదయ్య పాల్గొన్నారు..

# మత సామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ పార్టీ

### -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### -శంషాబాద్ మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్, మార్చి 08 (ప్రజా జ్యోతి)** సోదర భావానికి మతసామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ పార్టీ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ పార్టీకి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని మజీద్ లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పండ్లు వినిపించారు. ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి మత సామరస్యానికి సోదర భావానికి స్నేహ తత్వానికి పెట్టింది పేరుగా ఉంటుందన్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలో ఉంటున్న ముస్లిం సోదరులు నియమాలు పాటిస్తారని తెలిపారు. కుల మతాలకతీతంగా ఇఫ్తార్ విందులు జరగడం సంతోషాన్నిస్తుందని అన్నారు. మాజీ ఎంపిటిసి మాజీ కౌన్సిలర్ గా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో దూసుకెళ్తున్న సోదరుడు జహంగీర్ ఖాన్ ప్రతి సంవత్సరం వందలాది మందికి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆయన భవిష్యత్తులో మరింత ఎత్తు పేదగాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం శాంతి సామరస్యాలతో సంతోషంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు మహేందర్ రెడ్డి, గుర్రం అనంతరెడ్డి సంతోష్ గౌడ్, అజయ్, ఆయిల్ కుమార్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టిడిపి జంగయ్య,జల్లపల్లి నరేందర్, శేఖర్ యాదవ్, అశోక్,రఫీక్, ఇర్ఫాన్, మెరుగు సురేష్, అంజద్ ఖాన్, అన్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్ బో విద్యా సంస్థల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### -పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లుల పాత్ర ఎనలేనిది

### -విద్యార్థుల తల్లులకు ప్రత్యేక సన్మానం



**కూకట్ పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బాలానగర్ పద్మారావు నగర్ లో స్థానిక రెయిన్ బో ఇంటిగ్రేటెడ్ జూనియర్ డ డిగ్రీ కాలేజీ ఆవరణలో మహిళా శక్తిని చాటేలా వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యార్థుల తల్లులు పెద్ద ఎత్తున హాజరై, ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల యాజమాన్యం, ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లుల పాత్ర అమూల్యమని పేర్కొంటూ, హాజరైన తల్లులందరినీ కళాశాల తరపున ఘనంగా సన్మానించారు. విద్యార్థినులు మహిళా సాధికారత, సామాజిక బాధ్యతలపై ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు అలరించాయి. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రతి విజయవంతమైన వ్యక్తి వెనుక ఒక తల్లి కృషి ఉంటుంది. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న నేటి కాలంలో, తల్లులు తమ ఆరోగ్యంతో పాటు తమ హక్కుల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలి" అని వక్తలు అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రాంగణం అంతా రంగురంగుల దుస్తుల్లో విచ్చేసిన మహిళలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. తమ కోసం ఇలాంటి ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థుల తల్లులు ఆనందం వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందు,మైనంపల్లి హనమంతరావు

### - ఇఫ్తార్ విందులో పాల్గొన్న దండుగుల యాదగిరి జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి,మార్చి 08. (ప్రజా జ్యోతి):** హైదారాబాద్ నగరం బిన్న సంస్కృతుల కలయికకు నిలయమని. ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు ఎంతో అన్యోన్యంగా కలసి జీవిస్తున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఆదివారం టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో హస్మత్పేట్ బడే మజీద్,హాజీరా మజీద్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మైనంపల్లి హనుమంతరావు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅథితులుగా పాల్గొని ముస్లీం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న మత పెద్దలు, పిస్ కమీటీల ప్రతినిధులు, నాయకులకు పండ్లను తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా విందు భోజనంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ప్రేమ సోదరబావం మానవత్వమే హైద్రాబాద్కు అసలైన గుర్తింపు అని అన్నారు. రంజాన్ మాసం ఓర్పు క్రమశిక్షణతో పాటు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే మానవీయ విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ గంగా-జమునా తెహజీబ్ నిలయమని అభివర్ణించారు. ఈ మాసంలో హైద్రాబాద్ నగరం ఉత్సహంగా శాంతి సౌబాగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు ఎంతో శ్రద్ధాసక్తులతో భక్తి బావంతో ప్రార్ధనలు జరుపుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్యాయాదవ్, నాయకులు నక్కప్రబాకర్, స్థాయిన్నా, సందీప్,వెంకట్తో, శేహిష పాటు పెద్ద ఎత్తున ముస్లీం సోదరులు పాల్గొన్నారు.





# క్యాన్సర్ రహిత సమాజంమే లక్ష్యం

**-9 నుండి 14 ఏళ్ల బాలికలందరూ హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించుకోవాలి**

**--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, మార్చి 08 (ప్రజా జ్యోతి)** క్యాన్సర్ రహిత సమాజంమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ రహిత సమాజంకోసం మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ఈ హెచ్‌పివి టీకా ఎంతో కీలకమని అన్నారు. దీనిని అర్హులైన బాలికలందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 9 నుండి 14 ఏళ్ల వయస్సు గల బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును సమర్థవంతంగా అడ్డుకోవచ్చని అన్నారు. తల్లిదండ్రులు ఎటువంటి అపోహలు లేకుండా తమ పిల్లలకు టీకాలు వేయించాలని కోరారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, ఈ అవకాశాన్ని శంషాబాద్ మండలం మరియు పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు మహేందర్ రెడ్డి, జహంగీర్ ఖాన్, మేకల వెంకటేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాంజలి డాన్స్ అకాడమీ నృత్య ప్రదర్శన



**అల్వాల్ మార్చ్ 08 (ప్రజా జ్యోతి)** అల్వాల్ స్వరాంజలి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. అల్వాల్‌కు చెందిన స్వరాంజలి అకాడమీ అధ్యక్షురాలు వర్ష తన శిష్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతీయ సాంప్రదాయ నృత్యరూపమైన భరతనాట్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. ముఖ్యంగా చిన్నపిల్లలు కలిసి ప్రదర్శించిన దశావతారాలు నృత్యం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. పిల్లలు తమ ప్రతిభను చక్కగా చూపిస్తూ వేదికపై ఎంతో ఆత్మవిశ్వాసంతో నృత్యం చేయడం అందరినీ అలరించింది. కార్యక్రమానికి హాజరైన ప్రేక్షకులు, కళాభిమానులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. చిన్నారులు ఎంతో శ్రమతో నేర్చుకున్న నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారని అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ శిల్పారామం వంటి ప్రఖ్యాత వేదికపై తమ పిల్లలు నృత్య ప్రదర్శనలు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. స్వరాంజలి డాన్స్ అకాడమీ ద్వారా పిల్లల్లో సాంస్కృతిక విలువలు, కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా స్వరాంజలి అకాడమీ ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని తల్లిదండ్రులు కోరారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# బారద్వాజ్‌కాలనీలో ఘనంగా ఇఫ్తార్ దావత్

**-రంజాన్ పవిత్రతను ప్రతిబింబించిన ఇఫ్తార్ వేడుకలు**

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్, కౌన్సిలర్ వజీద్**

**మొయినాబాద్: మార్చ్ 08 (ప్రజా జ్యోతి)** పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని మొయినాబాద్ మండలంలోని బారద్వాజ్ కాలనీలో ఇఫ్తార్ దావత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బారద్వాజ్ కాలనీకి చెందిన గఫూర్ సౌజన్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్ మరియు 24వ వార్డు కార్పొరేటర్ వజీద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సోనియా దర్శన్ మాట్లాడుతూ పవిత్ర రమజాన్ మాసం ముస్లిం సోదరులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర కాలమని తెలిపారు. ఉపవాసం ద్వారా ఆత్మ నియంత్రణ, సహనం, దయ, పరస్పర సహకారం వంటి మంచి విలువలు పెంపొందుతాయని అన్నారు. రమజాన్ మాసంలో ముస్లింలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాసం పాటించి సూర్యాస్తమయం అనంతరం ఇఫ్తార్ ద్వారా ఉపవాస విరమణ చేస్తారని తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజంలోని ప్రజలు కలిసి ఇఫ్తార్ చేయడం ద్వారా పరస్పర అనుబంధం, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస విరమణ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు మరియు కాలనీ ప్రజలు కలిసి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల జైరామ్ రెడ్డి, కేబుల్ రాజు, సలీం, ఉమర్, ఇమ్రాన్, బాజీ, సజిద్, యూసుఫ్, అమీర్ బాబా, వాసు, శ్రీకాంత్, వెంకట్, జైపాల్, ఇల్యాస్, షేక్ అహ్మద్, జలీల్, రాజేష్, మల్లేష్, కుమార్, సింగయ్య తదితరులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



## మొయినాబాద్‌లో ఉద్యమకారుల ఫోరం విస్తరణమండల యువజన ఉపాధ్యక్షుడిగా ఈదులకంటి రాజు ముదిరాజ్

**- నియామకం యువతను ఉద్యమ దిశగా తీసుకెళ్లాలని నాయకుల పిలుపు**





**మొయినాబాద్: మార్చ్ 08 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంస్థ బలోపేతం దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. మొయినాబాద్ మండల యువజన ఉపాధ్యక్షుడిగా ఈదులకంటి రాజు ముదిరాజ్‌ను నియమిస్తూ సంస్థ రాష్ట్ర నాయకత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం ద్వారా మండలంలో యువతను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో నిర్ణయం తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరులు చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఆ త్యాగాల స్ఫూర్తితో యువతను సంఘటితం చేసి ఉద్యమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందన్నారు. ఈదులకంటి రాజు ముదిరాజ్ యువతలో చైతన్యం తీసుకురావడంలో చురుకుగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈదులకంటి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.... తనపై నమ్మకం ఉంచి బాధ్య తలు అప్పగించిన రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల ఫోరం సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ మొయినాబాద్ మండలంలో యువతను సంఘటితం చేసి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక యువకులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం

**-కౌన్సిలర్ మెరుపాటి గోవర్ధన్ రెడ్డి**



**శామీర్ పేట్, మార్చి 08,(ప్రజాజ్యోతి)** గుణాత్మకమైన, అత్యుత్తమ సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ మెరుపాటి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం 99రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 9,10వార్డులలో శ్రమధానం నిర్వహించారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ మహిళా కార్మికులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలను సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడం మహిళలకు మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్,కౌన్సిలర్ లు దోసకాయల లతా వెంకటేష్,పెద్దిరెడ్డి, శ్రీలతా వెంకట్ రెడ్డి, రాజీగళ్ల లతా భూపాల్,మున్సిపాలిటీ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఐ రాఘవేంద్ర రెడ్డి -- భావన రెడ్డి వివాహ వేడుకలకు సీఐ ప్రశాంత్ హాజరు



**అల్వాల్ మార్చ్08 (ప్రజా జ్యోతి)** అల్వాల్ పోలీస్ శాఖకు చెందిన ఎస్ఐ రాఘవేంద్ర రెడ్డి మరియు భావన రెడ్డి వివాహ వేడుకలు ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్నేహితుల సమక్షంలో ఈ వివాహ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. రాఘవేంద్ర రెడ్డి -- భావన రెడ్డి దంపతులు సుఖశాంతులతో కూడిన దాంపత్య జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖకు, పాత్రికేయులు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది, స్నేహితులు మరియు బంధువులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు తాండూర్ ఎమ్మెల్యే పర్యటన

**-రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణి**



**తాండూరు మార్చ్ 8 ప్రజా జ్యోతి :-** నేడు తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పర్యటించినట్లు క్యాంపు కార్యాలయం ద్వారా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రోజు ఉద యం 10 గంటల 30 నిముషాలకు తాం దూరు మున్సిపల్ కార్యాల యం లో జరిగే కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొం టారు. అదేవిదంగా మధ్యాహ్నం 1గంటలకు తాండూరు మండలం అంతారం రైతు వేదికలో తాండూర్ నియోజకవర్గంలోని పలువురు రైతులకు రాయితీ ద్వారా (స్ప్రింక్లర్) పరికరాలను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.తదుపరి మధ్యాహ్నం 3 గంటలకు పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో పెద్దేముల్, కోట్ పల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమానికి ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్ లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ఇంచార్జులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అభిమానులు, అధికారులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, సోషల్ మీడియా, మహిళ కాంగ్రెస్ నాయకులు పాల్గొనాలని కోరారు.

## ఈనెల 14 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు

**-భయం వీడి పరీక్షలకు సిద్ధమవ్వాలి**

**-పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి**



**తాండూరు మార్చ్ 8 ప్రజా జ్యోతి :-** ఈనెల 14 నుండి జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు తాండూరు మండలం జిన్గుర్తి గేట్ సమీపంలోని అయినెల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన 102 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రోజు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025- 2026 విద్యా సంవత్సరంలో జరుగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయనున్న 102 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే 10వ తరగతి పరీక్షలకు వెళ్లే సమయంలో విద్యార్థులు భయం వీడి ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధమవ్వాలని సూచించారు.

## గ్రామ అభివృద్ధియే ప్రథమ లక్ష్యం

**- సర్పంచ్ నాగరాజ్ యాదవ్**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 08** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో 8 వ వార్డులో గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నిధులతో అండర్ డ్రైనేజీ పనిని ప్రారంభించడం జరిగింది.గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక సదుపా యాలను కల్పిస్తూ అంచలంచెలుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడ్డి మనీషా నవీన్,వార్డు సభ్యులు అనురాధ,కళావతి, మల్లయ్య,చందు,విజయ్ కుమార్,నర్సింలు ,కుమార్,గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

**-ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**
**-మహిళలకు వైద్యంతో పాటు ఉచిత మందులు పంపిణీ చేశాం**
**-బసవ హాస్పిటల్ వైద్యురాలు అనూష**





**తాండూరు మార్చ్ 8 ప్రజా జ్యోతి:-** తాండూర్ పట్టణంలోని బసవ హాస్పిటల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని బసవ హాస్పిటల్ వైద్యురాలు అనూష వివరించారు. ఆదివారం రోజు బసవ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి తాండూర్ పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన మహిళలు, ఉద్యోగులు భారీగా తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ మహిళలకు వ్యక్తిగత ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశామన్నారు. ప్రతి ఏటా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక పండగల జరుపుకోవాలన్నదే తన లక్ష్యమన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉద్యోగులుగా, వ్యాపారస్తులుగా వైద్య వృత్తిలో అనేక రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు. పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలన్నదే తన ముందున్న లక్ష్యం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించాలి

**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. వెంకటయ్య డిమాండ్**




**పరిగి, మార్చి 8 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచుతూ ప్రజలపై సుమారు 60 వేల కోట్ల రూపాయల అదనపు భారాన్ని మోపడం అన్యాయమని, ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. వెంకటయ్య డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పరిగి బస్టాండ్ ముందు గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ధరల పెంపుతో సాధారణ ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే గ్యాస్ సిలిండర్ ధరల పెంపును ఉపసంహరించుకొని ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలతో కలిసి మరింత తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే ఉపసంహారించాలి

**-కాళీ సిలిండరుతో నిరసన తెలియజేసిన సిపిఎం ప్రజా సంఘాలు**



**తాండూరు మార్చ్ 8 ప్రజా జ్యోతి:-** పెంచిన గ్యాస్ సిలిండర్ ధరరలను కేంద్రంలోని బీజేపీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం, సీఐటీయూ ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలో సిపియం, సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని కోరుతూ కాళీ సిలిండర్ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్,అమెరికా చేస్తున్న యుద్ధంతో భారత్ కు అవసరమైన మేరకు చమురు నిల్వలు లేకపోవడంతో ఆ భారాన్ని పేద ప్రజల పైన వేయడం కోసం కేంద్రంలోని బిజెపి సర్కార్ గ్యాస్ ధరలు పెంచడం బాధాకరమన్నారు. తదుపరి నిత్యవసర సరుకుల పైన కూడా భారంపడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య, జి రత్నం, సిపిఎం నాయకులు శ్రీనివాస్, దస్తాప్ప, ఎమ్మార్పీఎస్ పట్టణ కార్య దర్శి రవికుమార్, రాములు, రఘుపతి పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కరువు

**బంట్వారం,మార్చి 8 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కరువు, ఆర్టీసీ బస్సులో ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ అందుకు తగ్గట్టుగా బస్టాండ్ లో మాత్రం వసతులు మెరుగుపడుటలేదని స్థానికులు మరియు ప్రయాణికులు గుసగుసలాడుకుంటున్నారు, తాగునీరు లాంటివి ఉండడం లేదని, టాయిలెట్స్ లేని దుస్థితి నెలకొందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా బంట్వారం మండల అధికారులు ప్రజా ప్రతినిధులు తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

